ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
కుమరం భీం
శుక్రవారం 4 ఆగస్టు 2017



కళాశాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం..



- జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్
- రెబ్బెన జూనియర్ కళాశాలలో వసతుల పరిశీలన

9లో


కళాశాలలో వసతులను పరిశీలిస్తున్న జేసీ అశోక్‌కుమార్ - రెబ్బెన

విద్యుత్ కష్టాలకు చెక్

- ఎన్‌పీడీసీఎల్ సేవలు మరింత సులభతరం
- మూడు భాగాలుగా కాగజ్‌నగర్ డివిజన్ పునర్విభజన
- ముగ్గురు డీఈల కేటాయింపు
- ప్రత్యేక కార్యాలయాల ఏర్పాటు
- త్వరలోనే పూర్తిస్థాయిలో సేవలు
- వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభించే అవకాశం

వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు ఎన్‌పీడీసీఎల్ చర్యలు చేపడుతోంది. కాగజ్‌నగర్ డివిజన్‌ను కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి ఏరియాలుగా విభజించింది. వీటికి ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేసి డీఈలను కూడా కేటాయించింది. ఆసిఫాబాద్ డీఈగా రాజన్న, కాగజ్‌నగర్ డీఈగా ఇ.వాసుదేవ్, బెల్లం పల్లి డీఈగా శ్రీధర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఇదివరకు ఏ చిన్న అవసరం వచ్చినా కాగజ్‌నగర్ వెళ్లాల్సి వచ్చేది. డివిజన్ పునర్విభజనతో వినియోగదారులకు దూరభారం తగ్గి మెరుగైన సేవలందనున్నాయి.

- కాగజ్‌నగర్





6లో

కాగజ్‌నగర్‌లో ఉన్న ఎన్‌పీడీఎల్ డివిజన్ కేంద్రం

వర్షాల కోసం గ్రామస్థుల పూజలు

20లో



ఆలయాల్లో జలాభిషేకం చేసేందుకు తరలివెళ్తున్న చోర్‌పల్లి గ్రామస్థులు

దళితులకు రక్షణ కరువు

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవరావు
- వాంకిడిలో రాస్తారోకో



రాస్తారాకోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

9లో

లొద్దిగూడకు తరలిన అధికార యంత్రాంగం

- పది మంది బాధితులను రిమ్స్‌కు తరలింపు
- రక్తనమునాలు, నీటి శాంపిల్స్ సేకరణ
- నేటి నుంచి గ్రామంలో ఇంటింటి సర్వే
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన





అధికారులు సేకరించిన నీటి నమూనా

గ్రామస్థుల నుంచి వివరాలు సేకరిస్తున్న వైద్య శాఖ అధికారులు, సిబ్బంది

- లింగాపూర్

9లో

ఇంటర్వ్యూ INTERVIEW

జిల్లాను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

- జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్



శ్రీరాంపూర్: మంచిర్యాల జిల్లాను స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఓడీఎఫ్ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. ఆగస్టు 15నాటికి జిల్లాలోని 35 గ్రామపంచాయతీలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు పని చేస్తున్నాం.

ప్ర: జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాయి?

జ: జిల్లాలో ఇప్పటివరకు 9 గ్రామపంచాయతీల్లో ఓడీఎఫ్‌గా వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశాం. కన్నెపల్లి, అంగ్రాజ్‌పల్లి, తిమ్మాపూర్, కిష్టంపేట్, గురిజాల, మొర్రిగూడెం, వేంపల్లి గ్రామాలు ఓడీఎఫ్‌గా మారాయి. ఈనెల 15నాటికి 35 గ్రామపంచాయతీల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేసి ఓడీఎఫ్‌గా మారనున్నాయి.

ప్ర: మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రజల సహకారం ఎలా ఉంది?

జ: ఇప్పటికే జిల్లాలో 23శాతం మరుగుదొడ్ల నిర్మాణం ఉండగా, ప్రస్తుతం 50శాతం దాటింది. బహిరంగ మల, మూత్రవిసర్జన రహితంగా(ఓడీఎఫ్)మార్చేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామాల్లోని కార్యదర్శులు, ఐకేపీ, ఉపాధిహామీ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారు.

ప్ర: మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం ఎలా ఉంది?

జ: స్వచ్ఛభారత్ మిషన్ నుంచి పూర్తిస్థాయి నిధులు అందుతున్నాయి. లబ్ధిదారునికి రూ.12వేలు మంజూరవుతున్నాయి. మరుగుదొడ్డి నిర్మాణం ప్రారంభించగానే బేస్‌మెంట్ లెవల్ దాటాక రంగులు వేయగానే ఫొటోతో ఆన్‌లైన్‌లో ఎస్‌బీఎం, డీఆర్‌డీఏ, ఎంపీడీఓ అధికారులకు పంపిస్తే వెంటనే స్వచ్ఛభారత్ మిషన్ నుంచి రూ.6వేలు వస్తున్నాయి. నిర్మాణం పూర్తి కాగానే మరో 6వేల రూపాయలు లబ్ధిదారుని వ్యక్తిగత ఖాతాలో కానీ, విలేజ్ లెవల్ కమిటీ ఎకౌంట్‌లో జమ అవుతాయి.

ప్ర: సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామపంచాయతీకి స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చాం. సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ఓవర్‌హెడ్ ట్యాంకులను క్లీన్ చేయడం, తాగునీటిని క్లోరినేషన్ చేయడం, డ్రైనేజీలు శుభ్రం చేయడం, చెత్తచెదారం తొలగించి గ్రామ పొలిమేరలకు తరలించడం, దోమల మందు పిచికారి చేయడం, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: హరితహారం కార్యక్రమం ఎలా సాగుతోంది. మొక్కల సంరక్షణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించే విధంగా టార్గెట్లు నిర్ణయించాం. అటవీ శాఖ నుంచి మొక్కలు తెప్పించి ఎవిన్యూ ప్లాంటేషన్లు, హోంసెట్ ప్లాంట్లు నాటుతున్నాం. ఎన్ని మొక్కలు నాటుతున్నామనేది రిజిస్టర్లు మెయింటనెన్స్ చేస్తున్నాం. హరిత రక్షణ కమిటీలు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామకార్యదర్శి కన్వీనర్‌గా, ఈజీఎస్, ఐకేపీ సీసీలు సభ్యులుగా నియమించి మొక్కలు నాటడమే కాకుండా రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

వరాలిచ్చే వరలక్ష్మి

- నేడు వరలక్ష్మీవ్రతం
- ఇంటింటా ఆధ్యాత్మిక వాతావరణం



నస్పూర్/మందమర్రి రూరల్/దండేపల్లి: శ్రావణమాసంలో శుక్ల పక్ష పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేయడం ఆనవాయితీ. శ్రీపీఠవాహిని, లోకమాత, శంఖ చక్ర గదల్ని ధరించే మహాలక్ష్మీ దేవిని అష్టైశ్వర ప్రదాయనిగా చెబుతారు. శ్రీహరికి ఇష్టమైన శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని మహిళల విశ్వాసం. అందుకే నేడు వరలక్ష్మీ వ్రతం ఆచరించనుండగా, ఇంటింటా పండుగ వాతావరణం నెలకొననుంది.

ఇదీ వరలక్ష్మి కథ..

పురాణాల ప్రకారం, సూత మహాముని శౌనకుడు, మహర్షులను చూసి ఇలా చెప్తాడు. కైలాస పర్వతంపై శివుడు సింహాసనంపై కూర్చుని ఉండగా పార్వతీదేవి అక్కడికి వచ్చి 'దేవా..!! లోకంలో మహిళలకు ఏ వ్రతం చేస్తే సకల సౌభాగ్యాలు, పుత్రపౌత్రాదులను పొందుతారు?' అని అడుగగా, పరమేశ్వరుడు వ్రతం గురించి ఇలా సెలవిచ్చాడు. 'స్త్రీలకు పుత్రపౌత్రాది సంపదలనిచ్చే వ్రతం ఒకటి ఉంది. దాని పేరు వరలక్ష్మీ వ్రతం. ఆ వ్రతాన్ని శ్రావణమాసంలో శుక్లపక్షం పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం చేయాల్సి ఉంటుంది. పార్వతీదేవి, 'నాథా ఆ వరలక్ష్మీ వ్రతం ఎలా చేయాలి? ఏ దేవతను పూజించాలి? దీనిని ఇదివరకు ఏవరైనా చేశారా?' అని అడుగుతుంది. అప్పుడు శివుడు ఇలా చెప్పనారంభిస్తాడు. 'పూర్వం మగధ దేశంలో కుండీన మనే ఒక పట్టణం ఉండేది. అక్కడ చారుమతి అనే బ్రాహ్మణ మహిళ ఉండేది. ఆమె తన పతినే ప్రత్యక్షదైవంగా భావించి తెల్లవారుజామున లేచి స్నానం చేసి పతి దేవున్ని పువ్వులతో కొలిచి తర్వాత అత్తమామలకు సేవలు చేసేది. ఇంటిపనులను ఓర్పుగా, నేర్పుగా చక్కబెట్టేది. ఆమెపై మహాలక్ష్మి అనుగ్రహం కలిగింది. ఒక రోజున ఆ మహా ఇల్లాలికి కలలో మహాలక్ష్మి ప్రత్యక్షమై, శ్రావణ మాసంలో శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం నన్ను పూజిస్తే కోరిన వరాలు ప్రసాదిస్తానని చెప్పింది. దీంతో చారుమతి ఆ రోజున చుట్టుపక్కల స్త్రీలను పిలిచి, తన ఇంట్లో వ్రతం ఆచరించడంతో వరలక్ష్మి కటాక్షం కలిగింద'ంటూ ముగిస్తాడు.

అష్ట లక్ష్మీదేవిల గురించి ..


- ధనాన్ని ప్రసాదించే ధనలక్ష్మి
- లౌకిక ఆధ్యాత్మిక విద్య, జ్ఞానాన్ని ప్రసాదించే విద్యాలక్ష్మి
- పాడిపంటలను ప్రసాదించే ధాన్యలక్ష్మి..
- సహనం, ఓర్పు, సహసం, కార్యదీక్ష, ధీరత్వాన్ని ప్రసాదించే ధైర్యలక్ష్మి
- సకల కార్య విద్య విజయాలను ప్రసాదించే విజయలక్ష్మి
- సత్సంతానాన్ని ప్రసాదించే సంతానలక్ష్మి
- పాలకులకు శౌర్యాన్ని పరాక్రమాన్ని ప్రసాదించే వీరలక్ష్మి
- రాజయోగం, అధికారం, రాచరిక వైభవాలను ప్రసాదించే గజలక్ష్మి

వరలక్ష్మీ వ్రత విధానం..

మహిళలు వేకువజామున నిద్రలేచి ఇల్లు, వాకిలి కడిగి ముగ్గులు పెట్టుకోవాలి. గుమ్మాలను మంగళతోరణాలతో అలంకరించుకోవాలి. గడపలకు పసుపురాసి కుంకుమబొట్టు పెట్టుకోవాలి. ఇంట్లో తూర్పుదిక్కున మండపం ఏర్పరచుకోవాలి. మండపంలో వెనుకవైపు లక్ష్మీదేవి అమ్మవారి చిత్రపటాన్ని లేదా యథాశక్తి స్వర్ణ, రజత, మరేదేని లోహంతో చేసిన విగ్రహాన్ని ఉంచాలి. తొలుత పసుపుతో చేసిన గణపతిని పూజించి, కలశంలోనికి దేవిని ఆవాహనంచేసి షోడోశోపచారాలు సమర్పించాలి. పంచామృతాలతో అమ్మవారి ప్రతిమను అభిషేకించాలి.. అన్ని ఉపచారాలతో పూజ పూర్తిచేసి రమ్యమైన హారతులతో ప్రార్థన చేయాలి. కొన్నిప్రాంతాల్లో వంశాచారం ప్రకారం, బంగారుబిల్ల (కాసు)పై లక్ష్మీదేవి ఆకారాన్ని ముద్రి వేయించి పూజిస్తారు. సంవత్సరానికి ఒకటి చొప్పున ఏర్పడిన ఈ కాసులను పేర్చి మెడలో ధరిస్తారు. తర్వాత అధాంగ పూజ, తర్వాత లక్ష్మి అష్టోతర్త శతనామ పూజతో నామాలు చదివి ధూప, దీప, నైవేద్యాలు, తాంబులం సమర్పించి, కర్పూర నీరాజనం, మంత్రపుష్పం సమర్పించి మంగళహారతి ఇవ్వాలి. తోరగ్రంధి పూజచేసి తోర బంధన మంత్రం పఠిస్తూ నవసూత్రాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. పిండివంటలు, పండ్లు మొదలైన వాటిని అమ్మవారికి సమర్పించి చివరిగా ఇరుగుపొరుగు ముత్తయి దువలను ఆహ్వానించి ఫలపుష్పాలు,పసుపుకుంకుమలతో వాయినాన్ని వాయినదాన మంత్రం పఠిస్తూ తాంబూలాలందించాలి.

వ్రతం చేస్తే సకల సౌభాగ్యాలు

- స్వాతి, నస్పూర్ కాలనీ



శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంతో విశిష్టత ఉంటుంది. ఆరోజు ఇంటిని, పరిసరాలను శుభ్రంగా తయారుచేసి, దేవిని పూజిస్తాం. వరలక్ష్మిని పూజించడం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

ఏటా వరలక్ష్మీ వ్రతం చేస్తాను

- ప్రియ



ఏటా శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తాను. ఈ వ్రతం చేయడం వల్ల సలక సౌభాగ్యాలు కలుగుతాయి. ఇంటిల్లిపాదీ ఆయురారోగ్యాలతో ఉంటారు. అమ్మవారి కరుణాకటాక్షాలు లభించి మేలు జరుగుతుంది.

మహిళలకు కొంగుబంగారం

- మౌనిక, నస్పూర్ కాలనీ



శ్రావణ మాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ దేవిని పూజిస్తారు. వరలక్ష్మీదేవి మహిళల పాలిట కొంగు బంగారం. ఇళ్లను అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు జరుపుతాం. ముత్తయిదువులను పిలిచి వాయనం ఇస్తాం. భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తాం.

మహిళలు తప్పనిసరిగా చేయాలి

- రమాదేవి



శ్రావణ మాసంలో మహిళలందరూ తప్పనిసరిగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. తద్వారా భార్యాభర్తల మధ్య అనుబంధం పెరుగుతుంది. ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో ఉంటారు. అమ్మవారి అనుగ్రహంతో అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. కుటుంబం సుఖసంతోషాలతో విలసిల్లుతుంది.

ఆధ్యాత్మికం


రెండో శ్రావణ శుక్రవారం విశిష్టతగలది..

- రాజేంద్రశర్మ, ఆలయ పూజారి

మంచిర్యాల టౌన్ : శ్రావణ మాసంలో రెండో శుక్రవారం అత్యంత విశిష్టతగలది. ఈనెల 4న రెండో శుక్రవారం మహిళలకు ఎంతో ముఖ్యమైనది. పౌర్ణమి కంటే ముందు వచ్చే శుక్రవారం రోజున ముత్తైదువలు, మహిళలు సంప్రదాయ దుస్తులు ఎరుపు, పసుపు, ఆకు పచ్చ రంగుల్లో ధరించి లక్ష్మీదేవిని పూజించాలి. తలలో తెల్లని



పూలు పెట్టుకుంటే మరీ మంచిది. పూజలో భాగంగా పాయసం, చక్కర పొంగలి, శెనిగలు నైవేద్యంగా అమ్మవారికి సమర్పించి పూజిస్తే సకల సౌభాగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగడంతోపాటు గృహాల్లో ప్రశాంతత లభిస్తుంది. దరిద్రదేవి దూరమై లక్ష్మీదేవి తాండవిస్తుంది. ఆ రోజు మహిళలు దేవాలయాలను సందర్శిస్తే అ మ్మవారి కృపాకటాక్షాలు పొందగలుగుతారు. మహిళలు కుంకుమ పూజలు చేసుకోవడం వల్ల దాంపత్యంలో కలహాలు పోయి సుఖజీవనం ప్రాప్తిస్తుంది. ఆర్థిక ఇబ్బందులు దరిచేరవు. సంసార జీవితం సుఖ సంతోషాలతో విరాజిల్లుతుంది.



Employee Voice

ఉద్యోగి వాయిస్

ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి

-కె.శ్రీనివాస్, పీఆర్టీయూ మండల కార్యదర్శి, రెబ్బెన



రెబ్బెన : ఏకీకృత సర్వీస్‌రూల్స్ సఫలీకృతమైనందున ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించిన జీవోలు రూపకల్పన చేసి అన్ని క్యాడర్ల, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలి. సీపీఎస్ విధానం వలన ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోవడం, పదవీవిరమణ అనంతరం సాంఘిక భద్రతను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటివరకు సర్వీస్‌లో ఉంటూ మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే డీఎస్‌సీ నిర్వహించి భర్తీ చేయాలి. పీఆర్సీలో అత్యంత కీలకమైనది ఫిట్‌మెంట్. కనుక ఫిట్‌మెంట్‌ను ఎంత ఎక్కువగా రాబట్టగలిగితే సర్వీసులో ఉన్న ఉద్యోగులకు మూలవేతనంలో అంత పెరుగుదల ఉంటుంది. ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుంది.

యువకుడి దారుణ హత్య

● సహజీవనంలో విభేదాలే కారణం ● మంచిర్యాలలో కలకలం

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణంలో చిక్కాల శంకర్ అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. అతనితో సహజీవనం చేస్తున్న మహిళ, ఆమె కొడుకు కలిసి హతమార్చినట్లు భావిస్తున్నారు. పట్టణంలోని అశోక్ రోడ్డులో నివాసముంటున్న చిక్కాల శంకర్(30), పానెం భాగ్య (40) అనే మహిళతో మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. భాగ్యకు అంతకుముందే మహారాష్ట్రకు చెందిన సురేష్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరిద్దరికీ ఇద్దరు కుమారులున్నారు. ఇందులో ఒక కొడుకు సురేశ్ వద్ద ఉంటుండగా, మరో కొడుకు రాజేశ్(20) అలియాస్ బబ్లూ భాగ్యతోనే ఉంటున్నాడు. భాగ్య, రాజేశ్, శంకర్ కలిసి ఒకే ఇంట్లో ఉంటున్న క్రమంలో కొన్నిరోజులుగా భాగ్యకూ, శంకర్‌కూ మనస్పర్థలు ఏర్పడ్డాయి. బుధవారం రాత్రి ఒకటిన్నర వరకు శంకర్, భాగ్య, రాజేశ్ గొడవ పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున ఇంటిపక్కన శంకర్ రక్తపుమడుగులో విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో ఇరుగుపొరుగు చూసి, పోలీసులకు, ఆయన కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. భాగ్య, రాజేశ్ లిద్దరూ కలిసి మంచంపట్టెతో శంకర్‌ను చంపేసినట్లు భావిస్తున్నారు. ఏసీపీ చెన్నయ్య, సీఐ సుధాకర్, ఎస్సై స్వామి ఘటనాస్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.


చిక్కాల శంకర్ మృతదేహం, సంఘటన స్థలం వద్ద విచారిస్తున్న సీఐ

జన్నారం ఎస్సైగా రమేష్


జన్నారం ఎస్సై రమేశ్

జన్నారం : జన్నారం అటాచ్డ్ ఎస్సైగా రమేష్ గురువారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటానని, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నెన్నెలలో విదులు నిర్వహించి జన్నారం మండలంలో రెండవ పోస్టింగ్ పొందానని తెలిపారు.

తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామంటూ మోసం

● ఆరుగురి అరెస్ట్ ● రూ. 1.05 లక్షల నగదు స్వాధీనం ● 4 ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్ల పట్టివేత


నిందితుల అరెస్టును చూపుతున్న పోలీసులు

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో తక్కువ వడ్డీకి రుణాలను అందిస్తామంటూ ప్రచారం నిర్వహించి మోసాలకు పాల్పడిన ఆరుగురిని మల్లాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్ఐ సతీశ్ వివరాలు వెల్లడించారు.

నిందితుల వద్ద నుంచి రూ. 1,05,500 నగదు, నాలుగు ఏటీఎం కార్డులు, 15 సిమ్‌కార్డులు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామని, ఎలాంటి గ్యారెంటీలు తీసుకోకుండా డబ్బులు ఇస్తామని నమ్మిస్తూ ప్రచారం చేసి మాయమాటలతో నిరుద్యోగులను మోసగించిన మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రెడ్డపల్లి గ్రామానికి చెందిన గం ధాల రాజశేఖర్, కుడెంత శ్రీధర్‌లతో పాటు మరో నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొంతకాలంగా నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి నమ్మిస్తూ తక్కువ వడ్డీకి రుణాలను ఇస్తామంటూ ముందస్తుగా ఆన్‌లైన్ చార్జీలు, ఆర్‌బీఐ ట్యాక్స్, వెరిఫికేషన్ చార్జెస్ చెల్లించాలంటూ నమ్మబలికారు.

వీరి మాయమాటలు నమ్మిన సాతారం గ్రామానికి చెందిన గున్నాల రంజీత్‌కుమార్ పలు దఫాల్లో రూ. 1.34 లక్ష లు చెల్లించాడు. తరచుగా డబ్బులు అడుగుతుండడంతో అనుమానం వచ్చిన రంజీత్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు రంగంలోకి దిగి పరిశీలన జరపగా తక్కువ వడ్డీకి రుణాలను అందించడం మోసపూరిత ఘటనగా గుర్తించారు. రంజీత్ వద్ద మరోసారి డబ్బులు తీసుకోవడానికి స్థానిక మండల కేంద్రంలోని నంది బొమ్మ వద్దకు వచ్చిన ఆరుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కాగా ఇందులో రూ. 1.05 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరో ఇరువురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు పరిశోధనలో చురుకుగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సీఐ, ఎస్ఐ అభినందించారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

వ్యాపార సముదాయాలకు విద్యుత్ నిలిపివేసిన సింగరేణి

నస్పూర్: మండలంలోని గోదావరి కాలనీలో వ్యాపారస్తులకు గురువారం ఉదయం సింగరేణి యాజమాన్యం విద్యుత్‌ను నిలిపివేసింది. సింగరేణి విద్యుత్‌ను ఇక నుంచి సరఫరా చేయబోమని గతంలోనే యాజమాన్యం వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 31 వరకు గడువు విధించింది. గడువు ముగియకుండానే గురువారం ఉదయం అర్ధాంతరంగా యాజమాన్యం విద్యుత్ సరఫరా నిలిపివేసింది. వ్యాపారులు ఆందోళన చెందడంతో తిరిగి 12గంటలకు పునరుద్ధరణ చేసింది. ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేయకుండానే కరెంట్ నిలిపివేయడం పట్ల నిరసన వ్యక్తం అయ్యాయి. సింగరేణి స్థలాల్లో సింగరేణి కార్మికుల పిల్లలు, కొందరు కార్మికేతర నిరుద్యోగులు వివిధ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు గత 25 సంవత్సరాల నుంచి విద్యుత్ సరఫరా చేస్తూ చార్జీలను కూడా వసూలు చేస్తోంది. ప్రైవేట్ రంగానికి తాము విద్యుత్‌ను సరఫరా చేయబోమని చెప్పి ఈ దుకాణాదారులకు ట్రాన్స్‌కో విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. ట్రాన్స్‌కో అధికారులు ఒకవైపున విద్యుత్ లైన్‌లు వేసినప్పటికీ పూర్తిస్థాయిలో విద్యుత్ లైన్‌లను ఏర్పాటు చేయకపోవడం వల్ల ట్రాన్స్‌కో దుకాణాలకు విద్యుత్‌సరఫరా లేకపోతుంది. ఇప్పటికైనా యజమాన్యం ట్రాన్స్ కో విద్యుత్ వచ్చేంత వరకు సింగరేణి విద్యుత్‌ను సరఫరా చేయాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.


గోదావరి కాలనీలోని వ్యాపార సముదాయాలు

యాక్టింగ్ చైన్‌మెన్ మృత్యువుతో పోరాటం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-8గనిలో యాక్టింగ్ చైన్‌మెన్‌గా పని చేస్తున్న కుర్కె రాజకొమురయ్య విధి నిర్వహణలో అపస్మారక దశలోకి చేరుకున్నాడు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాటం సాగిస్తున్నాడు. ఆర్కె-8గనిలో ఈ నెల 2న ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో తల తిప్పుతుందని చెప్పి రాజకొమురయ్య అక్కడే కుప్పకూలి పోయాడు. వెంటనే అతన్ని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి అధికారులు తరలించారు. అప్పటికే అపస్మారకస్థితికి చేరుకున్న రాజకొమురయ్యను పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం రాజకొమురయ్యకు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాజకొమురయ్యకు ఆరు నెలల క్రితమే సింగరేణి వైద్యులు పీఎంఈ పరీక్షలు నిర్వహించి ఎలాంటి జబ్బులు లేవని నిర్ధారించారని, అకస్మాత్తుగా పడిపోయాడని తోటి కార్మికులు పేర్కొంటున్నారు. విధి నిర్వహణలో పడిపోయిన కొమురయ్య ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

కలప పట్టివేత


కలపను తరలిస్తున్న అటవి శాఖ అధికారులు

జన్నారం : మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన ,కారులో తరలిస్తున్న కలపను బుధవారం అర్ధరాత్రి అధికారులు పట్టుకున్నారు. కవ్వాల టైగర్‌జోన్ పరిధిలోని కలమడుగు చెక్‌పోస్ట్ వద్ద బుధవారం అర్దరాత్రి పక్కా సమాచారం మేరకు మొబైల్ పార్టీ ఎఫ్ఎస్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాడి చేసి 50 వేల విలువ గల పది దుంగల కలపను స్వాదీనపర్చుకొని తరలిస్తున్న కారును రేంజ్‌కు తరలించారు. అదే విధంగా కవ్వాల గ్రామంలో నిలువ ఉంచిన లక్ష రూపాయల విలువ గల కలపను గురువారం పక్కా సమాచారం మేరకు ఇందన్‌పల్లి ఎఫ్ఆర్ఓ రాజారావు, ఎఫ్ఎస్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి కలపను స్వాధీనపర్చుకొని రేంజ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రాజారావు మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా కలప తరలించినా, నిల్వ ఉంచినా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఫ్‌డీఓ కిరణ్‌తో పాటు మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ వ్యాయాయ ఉపాధ్యాయ కార్యవర్గం ఎన్నిక

నస్పూర్ : తెలంగాణ వ్యాయమ, విద్య, ఉపాధ్యాయ మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు. అధ్యక్షుడిగా సిరంగి గోపాల్(నెన్నెల), ప్రధాన కార్యదర్శిగా గాజుల శ్రీనివాస్(చెన్నూర్), కోశాధికారిగా రాయమల్లు(రెబ్బెనపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

'రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని, రుణాల కోసం రైతులు బ్యాంకుల చు ట్టూ తిరిగితే అధికారులు, బ్రోకర్లు కలిసి వారిని మోసం చేస్తు న్నారని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లడారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అరుణ్‌కుమార్, రాములు, దీపక్, షేక్‌పాషా తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి
4
కాగజ్‌నగర్
కుమరం భీం | శుక్రవారం 4 ఆగస్టు 2017
| కాగజ్‌నగర్ | సిర్పూర్(టి) | కౌటాల | బెజ్జూరు | దహెగాం | చింతలమానెపల్లి | పెంచికలపేట

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

కాగజ్‌నగర్	9666395085	బెజ్జూరు	9440346914
కాగజ్‌నగర్ టౌన్	7989304350	చింతలమానేపల్లి	8374310141
కాగజ్‌నగర్ రూరల్	9985444423	కౌటాల	9440211194
సిర్పూర్(టి)	9985539180		

ఇందిరమ్మ ఇళ్ల బిల్లులపై ఎమ్మెల్యే సమీక్ష

కాగజ్‌నగర్ రూరల్: 2004 నుంచి 2009 మధ్య కాలంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల తాలుకు బిల్లులపై గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ, హౌజింగ్ అధికారులతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ బిల్లులు లబ్ధిదారుల వివరాలను సేకరించాలని తెలంగాణ సర్కారు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లించనున్న దృష్ట్యా పూర్తి స్థాయిలో లబ్ధిదారుల వివరాలను సేకరించాలని ఆయన అధికారులకు సూచించారు. మండలంలో విడతల వారిగా నిర్మించినటువంటి ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సేకరించి పూర్తి స్థాయిలో నివేదికలను సిద్ధం చేయాలన్నారు.

● కుమరం భీం కాల్వ నిర్మాణం పనుల పరిశీలన..

అంతకుముందు మండలంలోని దరిగాం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని ఆయన పరిశీలించారు. కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామ సమీపంలోని కుమరం భీం కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట కాగజ్‌నగర్ ఆర్డీవో రమేష్‌బాబు, కోసిని సర్పంచి నగునూరి శ్రీనివాస్ ఉన్నారు.

సెస్ డాటాను పూర్తి చేయాలి

బెజ్జూరు : సెస్ (సామాజిక వెనకబడిన కులాల కుటుంబ సర్వే)ను ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తి చేయాలని ఎంపీడీవో తోటాజీ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీయో ట్యాగింగ్‌ను కూడా పూర్తి చేసి నివేదికలు సమర్పించాలన్నారు. ప్రతి జాబ్‌కార్డుకు ఆధార్, అకౌంట్ నెంబర్లకు అనుసంధానం ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతన రిపోర్టును తనకు అందజేయాలన్నారు.

సమావేశంలో ఏపీవో షాకీర్ ఉస్మాన్, ఈసీ రజీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

బెజ్జూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బెజ్జూరు వైద్యాధికారి డాక్టర్ అనీల్‌కుమార్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రాకుండా ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నులిపురుగులపై అవగాహన

బెజ్జూరు : బెజ్జూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ అనీల్‌కుమార్ ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు నులిపురుగులపై అవగాహన కల్పించారు. ఈ నెల 10న నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో నులి పురుగుల మాత్రలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ కోటేష్, హెచ్‌వీ మ్యాక్టలీనా తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరులో ఓ మోస్తరు వర్షం

బెజ్జూరు : మండలంలో గురువారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. పది రోజులుగా చినుకు జాడ లేక పోవడంతో పంటలు ఎండి పోతున్నాయని ఆందోళన చెందిన రైతులు ఊపిరి పోసింది. మెట్ట పంటలైన పత్తి, కంది, సోయా పంటలకు ఈ వర్షం ఉపయోగ పడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

సిర్పూర్(టి): 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు బూత్ లెవల్ అధికారుల వద్ద, తహసీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని ఆర్డీవో రమేష్‌బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఫారం 6, 7, 8 ప్రకారం ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

సదస్సుల్లో తహసీల్దార్ యుగేందర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ సీఐల బదిలీలు

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణ సీఐ నాగేందర్ గౌడ్, రూరల్ సీఐ రమేష్‌బాబును బదిలీ చేస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వీరి స్థానంలో కాగజ్‌నగర్ సీఐగా వెంకటేశ్వర్లు, రూరల్ సీఐగా ప్రసాద్‌రావు పదవీ బాధ్యతలు తీసుకోనున్నట్టు సమాచారం. కాగా ఇక్కడి నుంచి బదిలీ అయినా సీఐలను వరంగల్ రేంజ్ కార్యాలయానికి అటాచ్ కావాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

అధికారులు పద్ధతి మార్చుకోవాలి

● నియోజకవర్గ నాయకుడు రావి శ్రీనివాస్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రావి శ్రీనివాస్

కాగజ్‌నగర్: సిర్పూరు నియోజకర్గంలోని పోలీసు శాఖతో పాటు ఇతర శాఖల్లో అధికారులు అధికార పార్టీ నాయకుల కనుసన్నుల్లో నడవకుండా ఉండీ ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని సిర్పూరు నియోజకవర్గ నాయకుడు రావి శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది పోలీసు శాఖలో అధికారులు న్యాయం చేయకుండా వేధిస్తున్నారన్నారు. మహిళలు తనకు న్యాయం చేయాలని వస్తే కూడా చులకనగా చూస్తున్నారన్నారు. రెండ్రోజుల క్రితం కాగజ్‌నగర్ మండలం అందవెల్లి గ్రామానికి చెందిన స్వప్న తనకు న్యాయం చేయాలని కాగజ్‌నగర్ రూరల్ సీఐ రమేషబాబు వద్దకు వెళ్తే న్యాయం జరుగలేదన్నారు. దీనికి పైపెచ్చు మానసికంగా వేధింపులకు గురి చేసినట్టు తెలిపారు. ఇలాంటి అధికారులపై వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సస్పెండు చేస్తూ దీర్ఘకాలిక సెలవుపై పంపించాలన్నారు. ఇలాంటి తరహా అధికారులు సిర్పూరు నియోజకవర్గంలో కూడా ఉన్నారన్నారు. వెంటనే అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. స్వప్న హెచ్‌ఆర్‌సీకి వెళ్లి న్యాయం కోసం వేడుకోవటం అభినందిస్తున్నామన్నారు. మహిళలు భయపడకుండా నిర్భయంగా తమ సమస్యను విన్నవించాలన్నారు. న్యాయం కోసం ఎంతటి వరకు పోరాటం చేయాలన్నారు. గత వారం రోజుల క్రితం రైతుల సమస్యలపై చర్చించేందుకు తాము ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుందామంటే కూడా అనుమతి ఇవ్వకుండా నిరాకరించారన్నారు. ఈ విషయంలో తమ కార్యకర్తలపై కేసులు నమోదు చేసినట్టు వివరించారు. అన్ని శాఖల్లోని అధికారులు న్యాయం కోసం పని చేయాలే తప్ప అధికార పార్టీ నాయకులు చెప్పిన మాట వింటే నట్టేట మునుగుతారన్నారు. సమావేశంలో కౌన్సిలర్ రాజేందర్, నాయకులు ఫైసల్‌బీన్ సులేమాన్, కొండవీటి భాస్కర్ రాజు, నాహీర్ అలీ, సంతోష్, రహీం పాల్గొన్నారు.

వర్గీకరణ జరిగే వరకూ పోరాటం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కాగజ్‌నగర్: ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు దశ ల వారి పో రాటం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కంబాల రమేష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాల టయం ఎదుట ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ కొన్ని సంవత్సరాల నుంచి ఉద్యమాలు చేస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెం టనే ఎస్సీ వర్గీకరణ అయ్యేట్టు చూడాలని కోరారు. రిలే దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎల్కటూరి అంజయ్య, సభ్యులు పాల్గొన్నారు.

తల్లి పాల ఆవశ్యకతపై ప్రచారం



తల్లిపాల ఆవశ్యకతపై వివరిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

కాగజ్‌నగర్ టౌన్: తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు గర్భిణులకు ముర్రుపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా గురువారం గర్భిణుల యొక్క ఇంటింటికి వెళ్లి ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. పుట్టబోయే బిడ్డకు ముర్రుపాలు అందించినట్లయితే పిల్లలు ఆరోగ్యక టరంగా ఉంటారన్నారు. అదే విధంగా గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని జైభీం కాలనీ, ఇందిరా నగర్, బజారువాడ, తదితర సెంటర్ల పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు త్రివేణి, రమాదేవి, మె_ముని, కమల,సరస్వతి, ఎఎన్ఎంఅమృత పాల్గొన్నారు.

రైతులను వేధించవద్దని అటవీ అధికారులకు వినతి

కాగజ్‌నగర్: సిర్పూరు నియోజకవర్గంలోని అటవీ శాఖ పరిధిలో పలు చోట్ల పోడు చేస్తున్న రైతులను అటవీ శాఖ అధికారులు వేధిస్తున్నారని, సమగ్ర స్థాయిలో విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం సిర్పూరు నియోజకవర్గ నాయకుడు రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు అటవీ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి అటవీ భూముల్లో పోడు సాగు చేసుకుంటున్న రైతులను ఇప్పుడు అటవీ శాఖ అధికారులు వేధింపులు చేయటంపై ఆయన మండిపడ్డారు. ఈ విషయంలో వెంటనే సంయుక్తంగా సర్వేలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు, తదితరులున్నారు.

హలో.. హలో..

కాగజ్‌నగర్

కార్యాలయాల ఫోన్ నంబర్లు

సబ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం	08738-238266
రెవెన్యూ కార్యాలయం	08738-238172
ఎంపీడీఓ కార్యాలయం	08738-238109
సబ్ ట్రెజరరీ కార్యాలయం	08738-238745
ఎక్సైజ్ కార్యాలయం	08738-238139
అటవీ శాఖ కార్యాలయం	08738-238083
అటవీ డివిజన్ కార్పొరేషన్	08738-238136
ట్రాన్సుకో	08738-238014
ఈ-సేవ	08738-235949
ఎస్‌డీఓటి	08738-238099
తంతి తపాల	08738-238013
వ్యవసాయ మార్కెట్ కమిటీ	08738-238090
డివిజనల్ పోలీసు కార్యాలయం	08738-238144
సర్కిల్ కార్యాలయం	08738-238777
పోలీసు స్టేషన్	08738-238033
స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్	08738-238012
ఆంధ్రాబ్యాంకు	08738-238008
ఆంధ్రాబ్యాంకు(కోసిని)	08738-238168
దక్కన్ గ్రామీణ బ్యాంకు	08738-238181
దక్కన్ గ్రామీణ బ్యాంకు పెట్రోల్ పంపు	08738-236181
ఏడీసీసీ బ్యాంకు	08738-238124
రైల్వే ఎంక్వైరీ	08738-238717, 139
బస్టాండు	7382925039

ఉత్తమ ఫలితాలు సాధించాలి: జడ్పీటీసీ

రెబ్బెన: ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాల జడ్పీటీసీ ఎ.బాబురావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గోలేటి గ్రామ పంచాయితీ కేంద్రంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బోర్‌వెల్ చెడిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని విద్యార్థులు తెలుపడంతో తక్షణమే బోర్‌వెల్ మరమ్మతులు చేయించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల సంఖ్యతో పాటు విద్యార్థుల సంఖ్యను సంబంధిత ప్రాధానోపాధ్యాయులు సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తీరుతో పాటు మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ దేవయ్యకు సూచించారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జడ్పీటీసీ

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

రెబ్బెన : మండలంలోని తక్కల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రోళ్లపాడులో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్యహించారు. ఈ సందర్భంగా గృహ సందర్శనలో భాగంగా గురువారం ఐసీడీఎస్ పీడీ సావిత్రి గర్భిణులకు ముర్రుపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు తాగించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. తల్లిపాల వల్ల ఎలాంటి వ్యాధులు రాకుండా ఉండడంతో పా టు బిడ్డ ఎదుగుదల కూడా సక్రమంగా ఉంటుందని చెప్పారు. తల్లులు పిల్లలకు క్రమం తప్పకుండా పాలివ్వాలని సూచించారు. ప్రసవం తర్వాత పాలు బాగా రావాలంటే గర్భిణిగా ఉన్నప్పుడే మంచి పోషకాహారం తీసుకోవాలన్నారు. పచ్చి కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, మాంసకృత్తులు అదికంగా ఉండే ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆమె వెంట సీడీపీఓ రాజేశ్వరి, సూపర్‌వైజర్లు లక్ష్మి, భాగ్యలక్ష్మి , అంగన్‌వాడి టీచర్లు భారతి, గౌరు తదితరులు పాల్గొన్నారు..



గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

నవేగాంలో ఏకరూప దుస్తుల పంపిణీ

రెబ్బెన : మండలంలోని నవేగాం ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచు డి.మల్లికాంభ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏకరూప దుస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటీపడి ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు సైతం సమయ పాలన పాటిస్తు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికి ఏకరూప దుస్తులను అందించారు. కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ వెంకట్రావ్, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, ఎస్‌కె జావీద్, మాజీ సర్పంచ్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమనంతరం సర్పంచు స్థానిక అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అంగన్‌వాడి టీచర్ ఇందిరను కేంద్రంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధ్యాయుడి మృతి తీరని లోటు

జైనూర్ : మండలములోని రాశిమెట్టలో అనారోగ్యంతో హఠాత్మరణం చెందిన ఆత్రం షేకు మరణం తీరని లోటని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కనక వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశాంలో ఆయన మాట్లాడారు. భూశిమెట్ట క్యాంప్‌లో ఉపాధ్యాయుడిగా ఉన్నంతకాలం ఆత్రం షేకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆ శాఖ మండల అధ్యక్షులు కె.నారాయణ,జిల్లా నాయకులు కోట్నాక భీంరావ్,కె.బూదుబాయి,జంగు, జ్ఞానేశ్వర్, సాగర్, మనోజ్, యశోద, తారా, నాగరాజ్, రామేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన



బడిమానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్న పోలీసులు

తిర్యాణి : మండలంలోని అమీన్‌గూడ, పార్లొంక గ్రామాల్లో బడిమాని వేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తిర్యాణి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమీన్‌గూడలో బడిమాని వేసిన ఆరుగురు పిల్లల నుంచి ముగ్గురిని బడిలో చేర్పించామని అ న్నారు. అలాగే పార్లొంకలో భారతి అనే విద్యార్థిని చెలిమెల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతిలో చేర్పించామని చెప్పారు. ప్ర తి విద్యార్థి చదువుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. బడీడు పిల్లలు పాఠశాలల్లో ఉండేలా చూ డాలని ఆయన వారికి సూచించినట్లు తెలిపారు. పిల్లలను పని లో పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్ల సతీష్, కిరణ్, వీసీఓలు చంద్రశేఖర్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా రాజ్‌కుమార్

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన రాజ్‌కుమార్‌ను ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు. ఇ టీవల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ప్లీనరీ సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించి జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి కార్తీక్ తెలిపారు.

రోగులకు అల్పాహారం పంపిణీ

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంఘ సేవక యూత్ ఆధ్వర్యంలో గురువారం అల్పాహారం పంపిణీ చేశారు. ప్రతి గురువారం రోగుల సౌకర్యార్థం అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సంజీవ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కార్తీక్, సభ్యులు రఘువీర, నిఖిల్, సాయి, రాజేశ్వర్, సాయివినిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పట్టింపు కరువు

వాంకిడి: ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి పట్టింపు కరువైందని బీజేపీ మండల అధ్యక్షుడు దీపక్‌ముండే ఆరోపించారు. వాంకిడి మండలం ఖమన పరిధిలోని సాలెగూడలో చేడిపోయిన చేతిపంపుకు గురువారం ఆయన మరమతు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా గ్రామంలో చేతి పంపు చెడిపోయి తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విచారకమన్నారు. కనీసం చేతి పంపులను కూడా మరమ్మతులు చేయలేని పరిస్థితిలో అధికారులు ఉన్నారంటే ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో అర్థమవుతోందని చెప్పారు. గ్రామస్థులు చేతిపంపుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా వారు పట్టించుకోకపోవడం లేదని తెలిపారు. దీంతో తమ సొంత ఖర్చులతో చేతిపంపుకు అవసరం ఉన్న సామగ్రి కొనుగోలు చేసి మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. ఆయన వెంట నాయకులు దుర్గం రాకేష్, రోడ్డ శంకర్, ధోని తదితరులు ఉన్నారు.

శ్రావణమాస పూజలు

వాంకిడి: మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో శ్రావణమాస పూజలను భక్తి శ్రద్ధతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణ మాసం పూర్తయ్యే వరకు ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వహకులు రామగిరి ప్రసాద్, బుట్లే సునీల్ తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం సంఘ సేవక యువజన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంజీవ్, కార్తీక్ తెలిపారు.

వ్యూ పాయింట్ పరిసరాల్లో పశువులు

చెట్లు మేయకుండా చూడాలి : ఎఫ్‌డీఓ రవీందర్‌గౌడ్

కెరమెరి : వ్యూ పాయింట్ పరిసరాల్లో పశువులు చెట్లు, గడ్డి మేయకుండా అటవీ శాఖాధికారులు చర్యలు చేపట్టాలని ఎఫ్‌డీఓ రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం కెరమెరి ఘాట్‌లో గల వ్యూ పాయింట్‌ను పరిశీలించారు. వ్యూ పాయింట్ అటవీ జంతువులు తిరిగే ప్రాంతమైనందున రైతులు తమ పశువులను రానివ్వోద్దని ఆయన సూచించారు. అలాగే హట్టి ఘాట్‌లో మొక్కలు నాటిన స్థలాన్ని, కొప్పగూడ ప్రాంతాన్ని పరిశీలించారు. నాటిన మొక్కలు పెరిగేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని వాటికి ట్రీగార్డ్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎఫ్ఆర్వో మజారోద్దీన్, ఎఫ్‌బీవో ప్రకాష్, సిబ్బంది కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిల ఆట కట్టించేందుకే 'షీ' టీంల ఏర్పాటు

ఆసిఫాబాద్‌రూరల్: ఆకతాయిల ఆట కట్టించడానికే 'షీ' టీంలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళశాలలో విద్యార్థులకు ఆవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కళాశాలల వద్ద ఏవరైన విద్యార్థులను ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే తమకు సమాచారం ఆందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై చంద్రశేఖర్

పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్ఠం చేయాలి

● టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సక్కు



మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం సక్కు

కెరమెరి : కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్ఠం చేసేందుకు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం సక్కు అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. డబుల్ బెడ్ రూం, ఇంటికో ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటుపడాలని సూచించారు. కార్యకర్తలతోనే పార్టీ బలోపేతం కానుందని చెప్పారు. నాయకులు వారికి తగిన సూచనలు చేస్తే పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సర్పంచ్‌లు ఆత్రం లింబారావు, సుందల్‌సింగ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

తాత్కాలిక రహదారిపై కంచె వేసిన రైతులు

● రెండు గంటల పాటు నిలిచిన రాకపోకలు



రహదారికి కంచె వేసిన రైతులు

చింతలమానెపల్లి : మండలంలోని డబ్బా- బోదంపల్లి ప్రధాన రహదారిపై ఉన్న తాత్కాలిక రహదారిపై రైతులు కంచె వేశారు. దీంతో సుమారుగా రెండు గంటల పాటు రాకపోకలు నిలిచి పోయాయి. ఇక్కడ వంతెన నిర్మాణం చేపడుతుండగా వంతెనకు కుడివైపున ఉన్న డబ్బా గ్రామానికి చెందిన రైతుల పొలాలను కాంట్రాక్టర్ అవసరం మేరకు ఇన్ని రోజులు ఉపయోగించుకున్నారు. ఆ భూమిలో పని చేసే సిబ్బంది, సిమెంటు, ఇసుక, కాంక్రీట్ తదితరాలను ఉంచి వర్షాకాలం నేపథ్యంలో బ్రిడ్జి పనులను తాత్కాలికంగా నిలిపి వేసి అలాగే వెళ్లి పోయేందుకు సదరు కాంట్రాక్టర్ ప్రయత్నించగా రైతులు తమ భూములను ఇన్ని రోజులు ఉపయోగించుకొని కనీసం చదును చేసి ఇవ్వడం లేదని వాపోయాడు. గ్రామస్థులతో కలిసి పొలం గుండా ఉన్న రహదారికి వాహనాలను రానివ్వకుండా అడ్డంగా కంచె ఏర్పాటు చేశారు. దీంతో సుమారుగా రెండు గంటల పాటు రాకపోకలు నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గ్రామస్థులు కాంట్రాక్టర్‌ను మరో మారు అడుగగా చదును చేసి ఇస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.



వంతెన వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

‘ఎన్‌పీడీసీఎల్’ సేవలు మరింత సులభతరం

● డివిజన్ మూడు భాగాలుగా విభజింపు ● ముగ్గురు డీఈల కేటాయింపు ● కష్టమర్లకు తీరనున్న సమస్యలు

కాగజ్‌నగర్: ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ కేంద్రం సేవలు ఇక మరింత సులభతరంకానున్నాయి. కాగజ్‌నగర్ నుంచి బెల్లంపల్లి వరకు ఉండే ఎన్‌పీడీఎల్ పరిధి విద్యుత్ సేవలను ఆ శాఖ మూడు భాగాలుగా విభజించింది. కాగజ్‌నగ ర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి ఏరియాలను ఖరారు చేస్తూ ప్రత్యేక డీఈలను కూడా కేటాయించింది. వీటితో పాటు అదనపు సిబ్బందిని కేటాయించే పనుల్లో ఎన్‌పీడీఎల్ శాఖ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఏ చిన్న పనికైనా కూడా కాగజ్‌నగర్‌కు రావాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడా సమస్యలు లేకుండా ఎట్టకేలకు ఆ శాఖ తీసుకున్న నిర్ణయంతో వినియోగదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



కాగజ్‌నగర్‌లోని ఎన్‌పీడీఎల్ డివిజన్ కేంద్రం

● ఇవీ డివిజన్ల వారిగా కేటాయింపు..

కాగజ్‌నగర్ ఎన్‌పీడీఎల్ కేంద్రంగా నడుస్తున్న శాఖల సేవలు ఇప్పుడు బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌మూడు శాఖలుగా కేటాయించింది. ఉన్నాయి. ఇందులో బెల్లంపల్లి పరిధిలో బెల్లంపల్లి రూరల్, భీమిని, తాండూరు, కన్నెపల్లి కేటాయించారు. అలాగే ఆసిఫాబాద్ పరిధిలోకి తిర్యాణి, ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూరు(యు) ప్రాంతాలుండగా, కాగజ్‌నగర్ పరిధిలో సిర్పూరు(టి), కౌటాల, బెజ్జూరు, దహెగాం, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట, కాగజ్‌నగర్ కేటాయించారు. ఈ ప్రాంతాల వారికి ప్రత్యేకంగా డీఈలను కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసి కార్యాలయాలను కేటాయింపు చేశారు. ఆసిఫాబాద్ డీఈగా రాజన్న, కాగజ్‌నగర్ డీఈగా ఇ.వాసుదేవ్, బెల్లంపల్లి డీఈగా శ్రీధర్ పూర్తి బాద్యతలు అప్పగించారు. ఈ మూడు డివిజన్లలో ప్రత్యేక కార్యాలయాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు.

● సౌకర్యాలు ఏర్పాటు..

మూడు డివిజన్ల ప్రక్రియ ఏర్పడిన తర్వాత ప్రత్యేకంగా కార్యాలయాలు ఏర్పాటు కూడా చేశారు. అలాగే కార్యాలయాల్లో కనీస వసతులు కల్పన, కంప్యూటర్ వ్యవస్థ, అదనపు సిబ్బంది నియమించేందుకు ఎన్‌పీడీఎల్ శాఖ దృష్టి సారించింది. ఈ ప్రక్రియ పూర్తి కాగానే ప్రతి వినియోగదారుడికి మెరుగైన సేవలు అందే అవకాశాలున్నాయి. ఈ దిశగా అన్ని చర్యలు వేగవంతంగా చేపడుతోంది. ప్రధానంగా ఫర్నీచర్, జేఈలు, ఏఈలు, సబ్ ఇంజనీర్స్, లైన్‌మెన్లు, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను కూడా కేటాయించేందుకు చర్యలను వేగవంతంగా చేస్తోంది. తద్వారా పూర్తి స్థాయిలో అన్ని సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఆ శాఖ ముమ్మరమైన ఏర్పాట్లు చేసింది.

కాగజ్‌నగర్ కేంద్రం గత 40 ఏళ్ల నుంచి మెరుగైన సేవలు అందింస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న జిల్లాల విభజన ప్రక్రియ నేపథ్యంలో గతంలో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను నాలుగు జిల్లాలుగా విభజించిన విషయం తెలిసిందే. అయితే కాగజ్‌నగర్ కేంద్రంగా బెల్లంపల్లి, ఆసిఫాబాద్, తాండూరు, రెబ్బెన, భీమిని, కెరమెరి, వాంకిడి, సిర్పూరు(యు), జైనూరు తదితర ప్రాంతాలకు విస్తారంగా సేవలు అందించింది. చిన్న జిల్లాల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఈ శాఖ కూడా మెరుగైనా సేవలు అందించేందుకు ముమ్మరమైన చర్యలు తీసుకుంది. దీంతో ఈ శాఖలో కూడా విభజన ప్రక్రియ పూర్తిగా మారి పోయింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారి సమస్యలు గతంలో ఇక్కడే పరిష్కరించే వారు. ఇప్పుడా సమస్య లేకుండా ఏర్పడింది. దీంతో వివిధ సుదుర వినియోగదారుల్లో ఈ సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

● సమస్యలు తీరనున్నాయి..

- నజీర్ అలీ, వ్యాపారి, కాగజ్‌నగర్



గతంలో డివిజన్ పెద్దగా ఉండటంతో సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చే వారు. ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న జిల్లాల ప్రక్రియ చేపట్టిన తర్వాత ఎన్‌పీడీఎల్ కూడా ప్రత్యేకంగా మూడుగా విభజించటం శుభపరిణామం. తమ సమస్యలను స్థానికంగానే తీర్చుకునేందుకు వెసులు బాటు కల్పించింది. దీంతో వ్యయం, సమయం కలిసి వస్తోంది. మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధానంగా అన్నీ వసతులు కల్పిస్తే బాగుటుంది.

● అన్నీ కలిసి వస్తున్నాయి..

-రామకృష్ణ, ఆసిఫాబాద్



ఆసిఫాబాద్‌లో డీఈ కార్యాలయం ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమైన విషయం. గతంలో వివిధ సమస్యలున్నా పరిష్కరించుకోవాలంటే ప్రధానంగా కాగజ్‌నగర్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడా సమస్య లేకుండా ఉంది. ఆసిఫాబాద్‌లోనే డీఈ కార్యాలయం ఏర్పాటు చేయటం అభినందనీయం. మరిన్ని సేవలు పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో సిబ్బందిని కూడా కేటాయింపు చేయాలి. అప్పుడే సమర్ధపాలన జరిగే అవకాశాలుంటాయి.

● కష్టమర్లకు మరిన్ని సేవలు..

-ఇ.వాసుదేవ్, డీఈ, కాగజ్‌నగర్

కష్టమర్లకు మరిన్ని సేవలు అందించేందుకు ఎన్‌పీడీఎల్ శాఖ తగిన చర్యలు చేపట్టింది. కాగజ్‌నగర్ కేంద్రంగా నడిచే వాటిని మూడు విభాగాలు ఆసిఫాబాద్, బెల్లంపల్లి, కాగజ్‌నగర్‌గా చేసింది. ఇందుకు ప్రత్యేకంగా డీఈలను కేటాయించింది. కార్యాలయలతో పాటు అదనపు సిబ్బందిని, ఫర్నీచర్ అన్ని రకాల చర్యలు చేపడుతోంది. త్వరలోనే ఈ ప్రక్రియ పూర్తి కానుంది. దీంతో అన్ని సేవలు పరిష్కరించుకునేందుకు కూడా సులభతరం కానుంది.



విలేజీ నెం.10లో వీఎస్ఎస్ ఎన్నికలు

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని విలేజీనెం10లో వనసంరక్షణ సమితి పదవీ గాను ఎన్నికలు నిర్వహించారు. ఛైర్మన్ పదవిరిగాను విలేజీ నెం10కి చెందిన ఐదుగురు పోటీ పడగా అనాది రంజన్ బిశ్వాస్ ఓటింగ్ ద్వారా ఛైర్మన్ పదవికి ఎన్నికైనట్టు, ఎన్నికల అధికారులు రతన్ గెయిన్, బిపుల్ బిశ్వాస్ తెలిపారు. విలేజ్ నెం10లో 774 ఓటర్లకు గాను 618 ఓట్లు పోల్ అయ్యాయని, 239 ఓట్లతో విలేజీ నెం10కి చెందిన అనాది సర్కార్ ఎన్నికైనట్టు వారు పేర్కొన్నారు. ఛైర్మన్ పదవీకి పోటీ పడిన వారిలో విశ్వానాథ్ సిక్దర్‌కు 27, అమీత్ మండల్‌కు 194, మిథున్ గెయిన్‌కు 96 ఉద్దవ్ సమజ్‌దార్‌కు 73 ఓట్లు వచ్చినట్టు తెలిపారు. ఈ మేరకు ఈసుగాం ఎస్సై సుధాకర్ ఎన్నిక పత్రాన్ని అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారి యోగేష్, సర్పంచి విజయ్‌గారమీ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లు

‘మొక్కలతోనే మానవాళికి మనుగడ’



మొక్కను నాటుతున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్

చింతలమానెపల్లి : మొక్కలతోనే మానవాళికి మనుగడ లభిస్తుందని హెడ్‌కానిస్టేబుల్ అశోక్ పేర్కొన్నారు. గురువారం లంబాడెట్టి గ్రామంలో సుమారుగా వెయ్యి మొక్కలను గ్రామస్థుల సహకారంతో నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సుభాష్, నాయకులు శ్యాంలాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని 5వ వార్డులో అంగన్వాడీ కేంద్రాన్ని 5వ వార్డు కౌన్సిలర్ పంజాల సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పౌష్టిహారం సక్రమంగా అందేట్టు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్

సబ్సిడీపై అందుబాటులో బ్యాటరీ స్ప్రేయర్లు

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో 50 శాతం సబ్సిడీపై బ్యాటరీ స్ప్రెయర్లు(పత్తి మందుకు పిచ్చికారి చేసే) అందుబాటులో ఉన్నట్టు ఇన్‌చార్జి వ్యవసాయాధికారి రాజుల నాయుడు తెలిపారు. 5200 రూపాయిల అసలు ధర కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.2600 ధరకు ఈ బ్యాటరీ స్ప్రెయర్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. మొదటి విడతలో 50 బ్యాటరీలు కార్యాలయానికి మంజూరయ్యాయని, అవసరం ఉన్న రైతులు పాస్ బుక్ జిరాక్స్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌ఫోటోతో కార్యాలయంలో సమర్పించి పొందాలని సూచించారు.

‘విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి’

కాగజ్‌నగర్ టౌన్: గిరిజన ఆశ్ర పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఏటీడబ్ల్యుఓ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమాధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులందరికి గుణాత్మక విద్యను అందించాలన్నారు. త్రీఆర్ఎస్ కార్యక్రమాన్ని అమలుపర్చాలన్నారు. అవసరం ఉన్న పరిమాణంలోనే ఆహార వస్తువులను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిమాండ్స్ పరిష్కరించాలని సమ్మె

కాగజ్‌నగర్ టౌన్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వర్కర్స్ గురువారం సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో పలు మార్లు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన కూడా ఎలాంటి స్పందన రావటం లేదన్నారు. కొన్ని సంవత్సరాల నుంచి తమకు పర్మినెంటు చేయటం లేదన్నారు. వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ సమ్మెలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వర్కర్స్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'ప్రతి విద్యార్థికి మీజిల్స్ వ్యాక్సిన్ అందేలా చూడాలి'


వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న స్త్రీ, శిశు సంక్షేమాధికారి

భీమిని: ప్రతి విద్యార్థికి మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్లు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సూచించారు. గురువారం భీమిని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్ఆర్ టీకా ప్రయోజనాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారికి సూచించారు.

7వ తేదీ వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని రౌఫ్‌ఖాన్ అంగన్‌వాడీలను ఆదేశించారు. 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో పిల్లలందరికీ నివారణ మాత్రలు అందించాలన్నారు. ఈనెల 17న టీకా కార్యక్రమంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థులందరూ హాజరయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వీరిలో 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ, పాఠశాలల్లో ఎమ్ఆర్ టీకా అందించాలని అన్నారు.

ఈ సందర్భంగా భీమిని పీహెచ్‌సీ వైద్యుడు అనీష్ టీకా వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీఓ శంకర్, అంగన్‌వాడీ సూర్‌వైజర్ విష్ణుప్రియ, ఈఓపీఆర్‌డీ శంకర్, సీనియర్ సహాయకులు గిరిధర్‌రావు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ రెండో దశ కౌన్సెలింగ్‌లో అవకాశం ఇవ్వాలని వినతి


ఐటీఐ కన్వీనర్‌కు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

శ్రీరాంపూర్: ఐటీఐలో చేరేందుకు రెండో దశ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్‌లో నూతన అభ్యర్థులకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు ఐటీఐ కన్వీనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చాలా మంది అభ్యర్థులు ఐటీఐ కోర్సుల్లో చేరాలని ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని విన్నవించారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని శ్రీరాంపూర్, జన్నారం, మందమర్రి ఐటీఐల్లో ఎన్‌సీవీటీ గుర్తింపు ఉన్న వివిధ ట్రేడుల్లో అడ్మిషన్ కేటాయించకపోవడం వల్ల వందలాది విద్యార్థులకు సీటు దొరకడం లేదన్నారు. ఈ విషయం ఆసరాగా చేసుకుని పలు ప్రైవేట్ ఐటీఐలు అందినకాడికి దోచుకుంటూ సామాన్య, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మిగిలిన అభ్యర్థులందరికి మరోమారు అవకాశం కల్పించాలని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్‌లో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి అరిగెల తిరుమల్‌రావు, టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు చిప్పకుర్తి శ్రీనివాస్, టీవీఎస్ నాయకులు ప్రసాద్, ఊరటి రాజమౌళిలు పాల్గొన్నారు.

గీత కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

జన్నారం: రాష్ట్రంలోని గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముఖేష్ గౌడ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో గీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల ముకేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారన్నారు. వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అంతే కాకుండా 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గత కార్మికులు రాజుగౌడ్, రవిగౌడ్, లింగాగౌడ్, సతీష్‌గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్‌రూల్స్‌తో విద్యారంగ సమస్యలు పరిష్కారం

● పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇన్నారెడ్డి

జైపూర్: ఏకీకృత సర్వీసు నిబంధనల అమలుతోనే విద్యా రంగ సమస్యలు పరిష్కారమవుతాయని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం జైపూర్ జడ్పీ హైస్కూల్‌లో భీమారం, జైపూర్ మండలశాఖల సమావేశానికి హాజరై ఆయన ప్రసంగించారు. ఏకీకృత సర్వీసు నిబంధనలను రాష్ట్రపతి ఆమోదం పొందడంతో సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమైందన్నారు. ఏకీకృత నిబంధనలు రూపొందించి అమలు పర్చడం వల్ల ఖాళీలన్ని పదోన్నతుల ద్వారా నియామకాలు భర్తీ అవుతాయని పేర్కొన్నారు. దీంతో పర్యవేక్షక వ్యవస్థ పటిష్టమవడం, సబ్జెక్టు టీచర్ల కొరత తీరి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2018జులై నుంచి నూతన వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉన్నందున పీఆర్‌సీపై వెంటనే కమిషన్ నియమించాలని కోరారు. టీపీఎస్ భూతాన్ని రాష్ట్రం నుంచి తరిమివేసేందుకు కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోలి మనోహర్‌రావు, రాంనారాయణ, వెంకటస్వామి, శ్రీమూర్తి, సురేందర్, ఉపాధ్యక్షుడు సంపత్, రాంకోటిరెడ్డి, పెట్టం లచ్చన్న, జిల్లా మహిళ కార్యదర్శి ధనలక్ష్మి, మండల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తిరుమల్‌రెడ్డి ఇన్నారెడ్డి

6న డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

● బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి టౌన్: ఈ నెల 6వ తేదీన బెల్లంపల్లి పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. భవిత డిగ్రీ కళాశాల ప్రభుత్వ టాక్స్ సౌజన్యంతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014-17 వరకు డిగ్రీ పూర్తి చేసిన, ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. డిగ్రీలో డీఎస్పీ, మైక్రో బయాలజీ వారు అర్హులని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 65 మందిని ఎంపిక చేసి వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాల అవకాశాలు కల్పించడానికే ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి దాదాపు 35లక్షల ఖర్చుతో వృత్తి, నైపుణ్యం శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో భవిత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భావన రుచి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు నారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల సుధర్శన్, సాంఘీక సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

6న హెచ్‌ఎంఎస్ ప్రాంతీయ మహాసభలు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని నస్పూర్ కాలనీలోని న్యూ కమ్యూనిటి హాలులో ఈ నెల 6న తమ యూనియన్ రీజియన్ ప్రాంతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎంఎస్ కార్యదర్శి జీవన్‌జోయల్ పేర్కొన్నారు. గురువారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న పెన్షన్, వారసత్వ ఉద్యోగాలు, నూతన గనుల ఏర్పాటు తదితర అంశాలపై చర్చలు జరిపి కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ మహాసభలకు ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్, కేంద్ర కమిటి సభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఈపీ ఆపరేటర్లకు కౌన్సెలింగ్

- 376 మందికి పర్మినెంట్ పోస్టింగ్‌లు
- టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు కనకరాజు

గోదావరిఖని: సింగరేణిలో డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉన్న కార్మికులకు అంతర్గత నియామకాల ప్రక్రియలో భాగంగా ఈపీ ఆపరేటర్లుగా యాజమాన్యం పోస్టింగ్‌లు ఇవ్వనుంది. అయితే గత కొంత కాలంగా 117 నుంచి 122 బ్యాచ్‌ల వరకు కౌన్సెలింగ్‌లు లేక 376 మంది ఈపీ ఆపరేటర్లుగా నియామకానికి దూరమయ్యారు. ఒక్కో బ్యాచ్‌కు 30 నుంచి 33 మందిని ఎంపిక చేసి కౌన్సెలింగ్ ఇస్తారు. ఈ కౌన్సెలింగ్‌లో ఈపీ ఆపరేటర్లుగా పర్మినెంట్ పోస్టింగ్‌లు వస్తాయి. గత కొంతకాలంగా ఆరు బ్యాచ్‌లకు కౌన్సిలింగ్ లేక పోవడంతో పోస్టింగ్‌లు రాలేదు. దీంతో ఆ కార్మికులు తమ పిల్లల విద్యాసంవత్సరం విషయంలో ఆందోళన చెందారు. అయితే గురువారం సింగరేణి డైరెక్టర్లతో ఈ విషయం ప్రస్తావించి ఆరు బ్యాచ్‌లకు వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అనుమతి మంజూరు చేయించినట్లు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఆకునూరి కనకరాజ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

కౌన్సెలింగ్ కేంద్రాలు గతంలో మూడు ఉంటే ఇప్పుడు సింగరేణి వ్యాప్తంగా ఐదు కేంద్రాలను కేటాయించేలా యాజమాన్యాన్ని ఒప్పించినట్లు కనకరాజ్ తెలిపాడు. గతంలో ఉన్న కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లితో పాటు మణుగూరు, శ్రీరాంపూర్ కేంద్రాల్లో కూడా వెబ్‌కౌన్సెలింగ్ నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు పేర్కొన్నారు. రెండేళ్లుగా కౌన్సెలింగ్ కోసం ఎదురు చూస్తున్న 376 మంది ఆపరేటర్లకు త్వరలో పోస్టింగ్‌లు వస్తాయని ఆయన తెలిపాడు.

కళ్యాణిఖని ఓసీలో బోర్‌వెల్ పనులు ప్రారంభం

మందమర్రి: మందమర్రి కళ్యాణిఖని ఓపెన్‌కాస్టులో గురువారం బోర్‌వెల్ పనులు ప్రారంభమయ్యాయి. ఓపెన్ కాస్టులో వచ్చే డీస్టోరేజ్ వాటర్‌ను తొలగించేందుకు బోర్‌వెల్ పనులు చేపట్టారు. ఈ పనులను ప్రాజెక్టు ఆఫీసర్ రాంమూర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్‌కాస్టు, ఓబీ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మరికొద్ది రోజుల్లోనే బొగ్గు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.

ఈ ప్రాజెక్టు ద్వారా ఏరియాకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. వర్షకాలం నేపథ్యంలో వర్షపు నీటితో పాటు ఓపెన్‌కాస్టులో నుంచి వచ్చే డీస్టోరేజ్ వాటర్‌ను తొలగించేందుకు ఈ బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఓపెన్‌కాస్టు బొగ్గు ఉత్పత్తి ద్వారా ఏరియా లాభాల దిశగా పయనించే అవకాశాలు ఉంటాయన్నారు.

సింగరేణి స్థలాల ఆక్రమణలపై కొరడా

(ఆంధ్రజ్యోతి- మంచిర్యాల)

సింగరేణి స్థలాల ఆక్రమణలపై కొరడా ఝులిపించేందుకు యాజమాన్యం సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నుంచి 99 సంవత్సరాల కోసం లీజుకు తీసుకున్న స్థలాల ఆక్రమణలు దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. మంచిర్యాల, కుమరంభీం, కొత్తగూడెం, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలలోని 11 సింగరేణి ఏరియాల్లో వ్యాపార సంస్థలు, పలువురు రాజకీయ నాయకులు భూములను ఆక్రమించుకున్నారన్న ఆరోపణలున్నాయి. కోట్ల రూపాయల విలువ చేసే సింగరేణి స్థలాల్లో వ్యాపార, రాజకీయ వర్గాలు ఫంక్షన్‌హాల్‌లు, పెద్ద భవంతులు కట్టుకున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో అక్రమ కట్టడాల కూల్చివేత కార్యక్రమంను సీరియస్‌గా యాజమాన్యం చేపట్టింది. శ్రీరాంపూర్‌లో రెండు రోజుల క్రితం ఒక ఫంక్షన్‌హాల్‌ను కొంత మేరకు కూలగొట్టడం జరిగింది.

కార్మికులకు యాజమాన్యం గృహాలను మంజూరు చేయని సందర్భంలో ఇళ్లు కట్టుకొని నివసిస్తున్నారు. ఇలాంటి వారు సింగరేణి వ్యాప్తంగా 30 వేలకు పైగా ఉంటారు. వీరితో పాటు సింగరేణిపై ఆధారపడి బ్రతికేవారు వారు 10 వేల మంది వరకు ఉంటారు. వీరందరికి పట్టాలు ఇవ్వడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గోదావరిఖని, కొత్తగూడెం ప్రాంతాల్లో కొందరికి పట్టాలు ఇచ్చారు. అయితే ఇంకా చాలా చోట్ల ఇది అమలు కాలేదు. ఇటు బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, గోదావరిఖనిలోని కింత ప్రాంతం అటు ఇల్లందు, మణుగూరు, సత్తుపల్లి, భూపాలపల్లిలలోనూ పట్టాలు ఇవ్వాల్సి ఉంది. ఇటీవల సీఎం కేసీఆర్ కూడా దీనిపై దృష్టి పెట్టి గృహాలు నిర్మించుకున్న వారికి పట్టాలను ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. ఇటీవల డబుల్ బెడ్‌రూం నిర్మాణం కోసం సింగరేణి ప్రాంతంలోని స్థలాలను ప్రభుత్వానికి యాజమాన్యం కొంత మేరకు ఆయా ఏరియాల్లో అప్పజెప్పింది. మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్‌లలోనూ అటు గోదావరిఖని ప్రాంతంలోనూ సింగరేణి స్థలాల కబ్జాలపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమవుతోంది.

మళ్లీ సమ్మెకు 'సై'రన్!

- వారసత్వ ఉద్యోగాల కోసం జాతీయసంఘాల పోరుబాట
- జూలై 27న నోటీసులు అందజేత

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల కోసం మరోసారి జాతీయ కార్మిక సంఘాలు సమ్మె నోటీసును జారీ చేశాయి. జూలై 27న ఢిల్లీలోని చీఫ్ లేబర్ కమిషనర్‌కు, సింగరేణి సీఎండీకి ఈ నోటీసులను పంపించారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్ కార్మిక సంఘాల నాయకులు ఈ నోటీసు జారీ చేశారు. వారసత్వ ఉద్యోగాల కోసం జూన్‌లో పది రోజుల పాటు సమ్మె చేసిన జాతీయ సంఘాలు అనంతరం డిప్యూటీ సీఎల్‌సీ వద్ద ఫేల్యూర్ రిపోర్ట్ తీసుకొని ఢిల్లీలో కార్మిక మంత్రి దత్తాత్రేయ, బొగ్గు శాఖ మంత్రి పీయూష్ గోయల్, కార్మిక శాఖ జాయింట్ సెక్రెటరీ సమారియా, సీఎల్‌సీ తదితరులను కలిశారు. అదేవిధంగా కోల్ ఇండియా సీఎండీ సుదీర్థ భట్టాచార్యను కూడా కలిశారు. వారసత్వ ఉద్యోగాల పునరుద్ధరణకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన తరువాత యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌లో కొన్ని అభ్యంతర విషయాలు ఉండడంతో హైకోర్టు దానిని కొట్టివేసింది. అదే సందర్భంగా తీర్పులో కోర్టు కొన్ని సూచనలు చేసింది. ఆ సూచనలకు లోబడి వారసత్వ ఉద్యోగాలపై ఒప్పందం చేసుకోవాలని జాతీయ సంఘాలు డిమాండ్ చేశాయి. అయితే హైకోర్టు తీర్పుపై యాజమాన్యం, టీబీజీకేఎస్‌లు సుప్రీంకోర్టుకు వెళ్లాయి. సుప్రీంకోర్టు కూడా



వారసత్వ ఉద్యోగాల కోసం రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘాలు (ఫైల్)

హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థించడంతో జాతీయ సంఘాలు జూన్ 10నుంచి సమ్మెకు వెళ్లాయి. సమ్మెను యాజమాన్యం, టీబీజీకేఎస్‌లు విచ్ఛిన్నం చేశాయని జాతీయ సంఘాలు ఆరోపించాయి. మొత్తానికి ఈ విషయం మరుగున పడింది. యాజమాన్యం న్యాయ కోవిదులతో మాట్లాడుతున్నామని చెబుతోంది. మెడికల్ బోర్డు ద్వారా ఈ సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున చేయడం ఎలా అనే మీమాంసలో యాజమాన్యం ఉంది. ఈ పరిస్థితుల్లో మరోసారి జాతీయ సంఘాలు సమ్మె నోటీసు జారీ చేశాయి. సమస్యను లైవ్‌లో పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలుస్తుంది.

● మా పోరాటం ఆగదు...

జనక్‌ప్రసాద్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి

మా పోరాటం ఆగదు. జాతీయ సంఘాలు మళ్లీ సమ్మె నోటీసు ఇచ్చింది నిజమే. సమస్య పరిష్కారం అయ్యే వరకు మేము కార్మికుల తరుపున పోరాడుతూనే ఉంటాం. కోర్టు తీర్పు పరిధిలోనే దీనిని అమలు చేయవచ్చు. ఇందుకు సంబంధించి యూనియన్‌లతో ఒప్పందం చేసుకోవాలి.

'మెడికల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించడంలో విఫలం'

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కే-8 డిస్పెన్సరీలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం, గుర్తింపు సంఘం విఫలమైందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-8 డిస్పెన్సరీని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదాతో కలిసి సందర్శించి ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. డిస్పెన్సరీలో వైద్యానికి వచ్చిన కార్మికులకు ఓపీ స్లిప్ ఇవ్వడానికి, గనిలో ప్రమాదలకు గురైన కార్మికుల వివరాలు నమోదు చేయడానికి ఇంతకు ముందు ఉన్న ఇద్దరు క్లరికల్ సిబ్బందికి బదులుగా ఒక్కరినే నియమించారన్నారు. దీంతో ఓపీ స్లిప్‌లు రాయడం, గని ప్రమాదానికి గురైన కార్మికుల వివరాలు నమోదు చేయడం కష్టంగా మారిందన్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న ఒక నర్సు ఉద్యోగానికి ఆసుపత్రిలో ఉన్నవారితో భర్తీ చేయకుండా అందరు నర్సులను ఆర్కే-8, నస్పూర్ డిస్పెన్సరీలకు రొటేషన్ పద్ధతిపై పంపిస్తున్నారన్నారు. దీని వల్ల రెండవ, మూడవ షిఫ్టుల్లో హాజరు కావాల్సిన నర్సులకు ఇబ్బంది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మేక శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, మోత లచ్చన్న, తీగల కొమురయ్య, పూరెళ్ళ శ్రీను, ప్రశాంత్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

గోదావరిఖని: సింగరేణి ఆర్‌జీ-1 మేడిపల్లి ఓసీపీలో మైన్ అధికారిగా పని చేసి బదిలీపై కార్పొరేట్ సేఫ్టీగా వెళుతున్న కే చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. గురువారం మేడిపల్లి ఓసీపీలోని పీఓ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఓ నరేందర్, కే యాదయ్య, గోవిందరావు, కాలరీ మేనేజర్ తిరుపతి, అధికారుల సంఘం నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

డిపెండెంట్ ఉద్యోగాలపై స్పష్టత కరువు

- నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వైపు నెట్టిన రాష్ట్ర సర్కార్
- ముఖ్యమంత్రి ప్రకటనతో కార్మికుల్లో ఆందోళన

గోదావరిఖని: సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్ డిపెండెంట్ ఉద్యోగాల సమస్య చిక్కుముడిని ప్రభుత్వం విప్పలేక పోతున్నది. ఉద్యోగాలు కల్పించే విషయంలో ఏదో ఒక మార్గాన్ని ఎంచుకోలేక పోయిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ దాటవేసే ధోరణినే అవలంభిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దసరా కానుకగా ప్రకటించిన డిపెండెంట్ ఉద్యోగాలు న్యాయపరమైన చిక్కుల్లో ముందుకు సాగలేక పోయాయి. సుప్రీంకోర్టు దాకా వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం తాను ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయింది. ఇప్పటికి నాలుగు మాసాలు గడుస్తున్నప్పటికీ డిపెండెంట్ ఉద్యోగాల



నియామకానికి ప్రత్యామ్నాయ ప్రక్రియను కనుగొనలేక పోయాయి. 30వేల మందికి వారసత్వ ఉద్యోగాలు వస్తున్నాయని దరఖాస్తులను స్వీకరించిన సింగరేణి యాజమాన్యం ఈ అంశంపై అధికారికంగా నోరు మెదపలేకపోతున్నది. డిపెండెంట్ ఉద్యోగాల కోసం సింగరేణి సంస్థ కోరిన విధంగా దరఖాస్తు చేసుకున్న ఏడు వేల మంది కార్మికులు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. అయినప్పటికీ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ వారసత్వం వస్తుందనే ప్రచారాన్ని కొనసాగిస్తోంది. డిపెండెంట్ ఉద్యోగాల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాలు చేసిన పది రోజుల సమ్మెను ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం కలిసి విఫలం చేయగలిగాయి.

ఈ నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీని కడిగేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో జరిపిన మీడియా సమావేశంలో సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల అంశం కూడా ప్రధానంగా చర్చకు వచ్చింది. రాష్ట్ర ప్రగతిని, ప్రజల సంక్షేమాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కోర్టుల్లో పిల్‌లు వేసి న్యాయపరమైన చిక్కులను తెస్తున్నదని సీఎం ఆరోపించారు. సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ అదే వైఖరి అవలంభించిందని పేర్కొన్నారు. ఈ అంశంపై విలేకరులు కూడా కేసీఆర్‌ను తిరిగి ప్రశ్నించినప్పుడు ఉద్విగ్నంగా మాట్లాడిన కేసీఆర్ సింగరేణి కార్మికుల పట్ల అపార గౌరవాన్ని, సానుభూతిని ప్రకటించారు. ప్రకృతి విరుద్ధంగా భూగర్భంలోకి వెళ్లి వస్తున్న కార్మికుడు దినదినగండంగా బతుకుతున్నాడని అంటూ డిపెండెంట్ ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ ఆపిందన్నారు. అయితే ఈ అంశంపై ఎంపీ సుమన్, మాజీ ఎంపీ వివేక్ కోల్‌బెల్ట్ ప్రాంత టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తనతో చర్చించారని, సింగరేణి యాజమాన్యానికి కూడా ప్రత్యామ్నాయం ఆలోచించాలని సూచించినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇదే సందర్భంలో డిపెండెంట్ ఉద్యోగాల భారాన్ని కేంద్ర ప్రభుత్వం వైపు నెట్టే ప్రయత్నం చేశారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా కలిగి ఉండి యాజమాన్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ 49 శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది ఉందని గుర్తు చేశారు. ఈ కారణంగా డిపెండెంట్ ఉద్యోగాల అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వంతో చర్చించమని సింగరేణి యాజమాన్యానికి సూచించినట్టు కేసీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈ అంశంపై ఏదో ఒక సానుకూల విధానాన్ని ప్రకటిస్తారని కార్మికులు భావించారు. కానీ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ కోర్టుకు నెట్టివేయడంతో సింగరేణి వ్యాప్తంగా కార్మికుల్లో మరింత ఆందోళన మొదలైంది.

కళాశాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం: జేసీ



సమస్యలు తెలుసుకుంటున్న జేసీ అశోక్‌కుమార్

రెబ్బెన : మండల కేంద్రంలోని ఇందిరానగర్ సమీపంలోగల నూతన జూనియర్ కళాశాలకు సాధ్యమైనంత త్వరలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వ్యవసాయ గోదాం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం జూనియర్ కళాశాల నూతన భవనాన్ని పరిశీలించారు. భవనంలో ఈ విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను ప్రిన్సిపాల్ శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల భవనానికి విద్యుత్‌తో పాటు నీటి సౌకర్యం లేకపోవడంతో ఇంటర్ తరగతులను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలో అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని, సాధ్యమైనంత తొందరలో నూతన కళాశాల భవనానికి విద్యుత్ సౌకర్యంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. స్పందించిన జేసీ సాధ్యమైనంత మేరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాననని హామీ ఇచ్చారు. జేసీ వెంట తహసీల్దార్ రమేష్‌గౌడ్, ఆర్ఐ అశోక్‌చౌహన్, వీఆర్ఓ ఉంలాల్ తదితరులు ఉన్నారు.

ట్రై సైకిల్ పంపిణీ

ఆసిఫాబాద్‌రూరల్: కాగజ్‌నగర్ మండలానికి చెందిన షేక్ అన్వర్‌కు గురువారం జిల్లా సంక్షేమాధికారి సావిత్రి ట్రైసైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత కలిగి ఇది వరకే దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల ధ్రువపత్రాలు పరిశీలించి మంజూరు చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈఓ కవిత, డీపీఓ రమేష్, సీనియర్ అసిస్టెంట్ సరోజ, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కరువు

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశవరావు

వాంకిడి: రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గురువారం మండల కేంద్రంలోని నాగ్‌పూర్-హైదరబాద్ అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ఇసుక మాఫియా దళితులపై దాడులు చేస్తున్నా ప్రభుత్వం రక్షణ కల్పించకుండా వారికే వత్తాసు పలుకుతోందని చెప్పారు. ప్రభుత్వ అండదండలతోనే ఇసుక మాఫియా దుండగులు దళితులపై దాడులు చేస్తూ చంపివేస్తున్నారని అన్నారు. వాంకిడి, రెబ్బెన మండలాల్లో దళితుల భూములను అగ్రవర్ణాల వారు లాక్కుని పట్టాలు చేయించుకున్నా అధికారుల్లో చలనం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశా రు. లేని పక్షంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో దళితసంఘం నాయకులు హిరీషన్, అశోక్, బాబురావు, దేవాజీ, పాండు జాడే, తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ

తిర్యాణి : మండల కేంద్రంలో గణేష్ టెంపుల్ నుంచి కుమరం భీం చౌరస్తా వరకు ఎంఎంఆర్ గ్రాంట్‌లో రూ.10 లక్షల మిగులు నిధులతో గురువారం ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణానికి ఎంపీపీ హనుమండ్ల లక్ష్మి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిమారు మూల ప్రాంతాన్ని పారిశుధ్య రహితంగా తీర్చేదిద్దేందుకు మురుగు కాలువల నిర్మాణం చేపడుతోందని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మల్లేష్, జగదీష్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లొద్దిగూడకు తరలిన అధికార యంత్రాంగం

● పది మంది బాధితులను రిమ్స్‌కు తరలింపు
● నేటి నుంచి గ్రామంలో ఇంటింటి సర్వే
● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

లింగాపూర్: కిడ్నీ వ్యాధులతో అల్లాతున్న లింగాపూర్ మండలం లొద్దిగూడ గ్రామంపై 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో ప్రచురితమైన "తెలంగాణ ఉద్దానం" కథనం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ఈ మేరకు జిల్లా అదనపు వైద్య శాఖాధికారి కుమరం బాలు స్పందించి గురువారం ఆ గ్రామాన్ని సందర్శించి గిరిజనుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కిడ్నీ వ్యాధి వ్యాప్తి చెందడానికి గల కారణాలు ఆయన గ్రామస్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తాగుతున్న నీటిని పరిశీలించి శాంపిల్స్‌ను సేకరించారు. అనంతరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. 1988లో లొద్దిగూడ గ్రామం వెలిసిందని గడిచిన కాలం నుంచి ఇప్పటి వరకు 60 మంది మృత్యువాత పడ్డారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఇదిలా ఉండగా 10 మంది కిడ్నీ బాధితులను తదుపరి వైద్యం కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. దీంతో పాటు శుక్రవారం నుంచి లొద్దిగూడ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తామని అడిషల్ డీఎంహెచ్ఓ కుమరం బాలు తెలిపారు. అలాగే 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన టీఆర్ఎస్ జిల్లా నాయకుడు రితీష్ రాథోడ్ కూడా లొద్దిగూడ గ్రామాన్ని సందర్శించారు. ప్రజలతో మాట్లాడారు. కిడ్నీ వ్యాధితో మరణించిన కుటుంబాలను పరామర్శించారు. లొద్దిగూడ గ్రామానికి ప్రభుత్వం పునరావాసం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కె కో ఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, మెడికల్ క్యాంపు డాక్టర్ జయప్రకాష్, డాక్టర్ శ్యాం, శ్రీనివాస్, పుత్తమ్మ, పెద్దమ్మ, సంతోషి, నిరోషా, దివ్య, సర్పంచ్ పవార్ సులోచన సంతోష్, నాయకులు గణపత్, బాపురావు, వినోద్, బుట్టో ఖాన్, మంగులాల్ పాల్గొన్నారు.



లొద్దిగూడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ కుమరం బాలు

పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలి

ఆసిఫాబాద్: పద్మశాలీలు రాజకీయ శక్తిగా ఎదగాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన మాట్లాడారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి రాబోయే రోజుల్లో రాజకీయ శక్తిగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లింగయ్య, మండల ఉపాధ్యక్షుడు కోట వెంకన్న, మంగ, శంకర్, వెంకటేశ్వర్లు, శైలేందర్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షుడు బాబురావును సన్మానిస్తున్న నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్‌రూరల్: పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ సూర్యప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్, అటెండర్‌లు ఒక్కో పోస్టు, వాచ్‌మెన్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పెర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలానికి చెందినవారై ఉండి, విద్యార్హత, కుల, నివాస, ఆధార్ తదితర ధ్రువీకరణ పత్రాలపై గెజిటెడ్ ఆధికారిచే అటెస్ట్ చేసి 7వ తేదిలోగా ఎమ్మార్సీ కార్యలయంలో అందజేయాలని సూచించారు.

మీజిల్స్ రుబెల్లాపై అవగాహన కల్పించాలి

ఆసిఫాబాద్: జిల్లాలో ఈ నెల 15 నుంచి నిర్వహించే మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై గ్రామాల్లో అవగాహన కల్పించాలని డీపీఓ గంగాధర్‌గౌడ్, డిప్యూ టీ డీఎంహెచ్ఓ సీతారాం నాయక్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని సూచించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికి ఈ వ్యాక్సిన్‌ను తప్పని సరిగా ఇప్పించాలని అన్నారు. పోషకాహారం కలిగిన చిన్నారుల్లో అతిసారా, నిమోనియా వంటి ఇబ్బందులు కలిగే అవకాశం అధికంగా ఉంటుందని వారికి ప్రాధాన్యం ఇచ్చి ఈ టీకాలను వేయాలన్నారు. ఈ వ్యాక్సిన్‌ను ఆరోగ్య కేంద్రానికి వెళ్లి టీకాలు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రాణాంతకమైన మీజిల్స్ రుబెల్లా నుంచి పిల్లలను రక్షించాలన్నారు. సమావేశంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎంపీడీఓలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

● కాగజ్‌నగర్‌లో...

కాగజ్‌నగర్: ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులందరికీ మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సునీల్‌రావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అవగాహన పరిచేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబరు 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లందరికి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ప్రధానంగా పిల్లల్లో తట్టు వ్యాధి నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. సమావేశంలో ఎంఈఓ భిక్షపతి, సబ్ యూనిట్ అధికారి అనీసోద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్ రోస్‌లీన్, ఇన్‌చార్జ్ హెచ్‌వీ గ్లోరీ సుజన, జాగృతి యువ మంచ్ కోశాధికారి అజీమ్, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న డీపీఓ గంగాధర్‌గౌడ్



కాగజ్‌నగర్‌లో సమావేశానికి హాజరైన సిబ్బంది

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
   a) Asset (ARC: Asset Reconstruction Company)
   b) Art c) Aspect d) Atlas e) Actpr
2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
   a) Company Shares
   b) Compulsorily Convertible Preference Shares (CCPS)
   c) Compulsorily Convertible Debentures (CCDs)
   d) Warrants/ partly paid up shares
   e) All the above
3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
   a) Beedi Workers b) Brick Kiln Workers,
   c) Rickshaw Pullers d) Auto Drivers etc.
   e) All the above
4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
   a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
   b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
   c) Insurance premium is paid by the National Payments Corporation of India
   d) All the above e) None of these
5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
   a) State Bank of India, ICICI Bank Ltd.,
   b) Bank of India, Bank of Baroda,
   c) Axis Bank Ltd.
   d) Punjab National Bank
   e) All the above six banks
6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term investment credit lending in agriculture, contributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
   a) NABARD b) NHB c) LIC
   d) HDFC e) ICICI
7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
   a) Farmers b) Tailors c) Traitors
   d) Tutors e) Cheaters
8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
   a) Third Bi-monthly b) Fourth bi-monthly
   c) Fifth bi-monthly d) Sixth bi-monthly
   e) None of these
9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
   a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
   b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
   c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
   d) All the above e) None of these
10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
    a) Name of the payee
    b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
    c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
    d) All the above e) None of these
11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
    a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969
12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
    a) To strengthen the infrastructure in G-Sec market
    b) Development of underwriting and market making capabilities for G-Sec
    c) Improve secondary market trading system
    d) To make PDs an effective conduit for open market operations (OMO)
    e) All the above
13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
    a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%
14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
    a) 51% b) 74 % c) 26% d) 49% e) None
15. **Banks normally issue shares in which method?**
    a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
    b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
    c) Rights Issue d) Bonus Issues
    e) All the above methods
16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
    a) Fixed rate loan b) Bank rate loan
    c) Repo rate loan
    d) Reverse repo rate loan e) None of these
17. **What is "Floating rate loan"?**
    a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
    b) It is for a boat c) It is for a ship
    d) It is for bus e) None of these
18. **What is "Term loan"?**
    a) Loan for one day
    b) A loan which is repayable after a specified term period
    c) Loan for 6 days d) Loan for 10 days
    e) None of these
19. **Interest shall be charged on all advances at which period?**
    a) Monthly rests b) Half yearly c) Yearly
    d) For 5 years e) None of these
20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
    a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
    c) 2014 d) 2013 e) None of these
21. **The MCLR shall comprise, which of the following?**
    a) Marginal cost of funds
    b) Negative carry on account of CRR
    c) Operating costs d) Tenor premium
    e) All the above
22. **What is "Bulk Deposit"?**
    a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
    b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
    d) Rs.10 lakhs e) None of these
23. **What is "Composite Cash Credit"?**
    a) It is withdrawal
    b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
    c) It is a mortgage d) It is a pledge
    e) None of these
24. **What is "Current Account"?**
    a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
    b) Only for housewives
    c) Only for agriculturist
    d) Only for teachers e) None of these
25. **What is "Daily product"?**
    a) Production of cotton
    b) It means the interest applied on the end of day balance
    c) Production of milk
    d) Production of rice e) None of these
26. **What is "Demand deposit"?**
    a) Cash withdrawal
    b) It means a deposit received by the bank, which is withdrawable on demand
    c) Money payment d) Fixed deposit
    e) None of these
27. **What is "Notice deposit"?**
    a) Notice period
    b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
    c) Keys deposit d) Gold deposit
    e) None of these
28. **What is "Scheduled commercial Bank"?**
    a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
    b) Banks mentioned in Constitution of India
    c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a 2) e 3) e 4) d 5) e 6) a 7) a 8) a 9) d 10) d 11) b 12) e 13) b 14) b 15) e 16) a 17) a 18) b 19) a 20) a 21) e 22) a 23) b 24) a 25) b 26) b 27) b 28) a

ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 10

పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3

వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి

అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16

వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 120

కర్ణాటకలోని ఖాళీలు: 80

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10

గుజరాత్‌లోని ఖాళీలు: 40

ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3

అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి

ట్రైనింగ్ వ్యవధి: ఏడాది

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24

కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka

గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat

వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 12

పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$
2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2
3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) $Nacl$ జల ద్రావణం
4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$
5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2
6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు
7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? కోర్లిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు
8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్
9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్
10. పాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే పాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్
11. పాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం
12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO
13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3
14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) $-210.5^{\circ}C$ బి) $-33^{\circ}C$
సి) $0^{\circ}C$ డి) $-330^{\circ}C$
15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు
16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) $2\,^1/_2$ బి) $1\,^1/_2$ సి) 1 డి) 2
17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్
18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$
19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం
